# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# శత శాతం



ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే తన దైన శైలిలో విదావిధానంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే యెన్నం. విద్యానిధి, మహబూబ్‌నగర్ ఫస్ట్, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ,పది విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధిలో తన మార్క్ చూపిస్తున్నారు. ఏడాదిలోనే మూడు నూతన ఇంజినీరింగ్ కళాశాలలు, ఏటీసీగా పాలిటెక్నిక్ కళాశాల, పాలమూరుకు ఐఐఐటీ మంజూరులోనూ యెన్నం కృషి ఎనలేనిది. విద్యాహబ్‌గా మహబూబ్‌నగ్‌ను తీర్చిదిద్దుతూ పదో తరగతి ఫలితాల్లో నియోజకవర్గంలో వందశాతం సాధించడమే లక్ష్యంగా శ్రీకారం చుట్టిన "శతశాతం" కార్యక్రమంపై ప్రత్యేక కథనం.

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు7,ప్రభాతవార్త

## విద్యారంగంలో ఎమ్మెల్యే యెన్నం మార్క్

- పదో తరగతిలో వందశాతం ఫలితాలే లక్ష్యం
- 30పాఠశాలలకు 35మంది వలంటీర్లు
- ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతలు
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వినూత్న కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి ప్రశంసలు
- సత్ఫలితాలనిస్తున్న నూతన విధానాలు



మహబూబ్నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 30పాఠశాలలు 35 మంది విద్యా వాలంటీర్లు ఒక కోఆర్డినేటర్ ఎంపిక చేసుకుని పదవ తరగతి ఫలితాలను 100ఫలితాలను తీసుకురావాలని సదుద్దేశంతో మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయంతో శతశాతం అనే కార్యక్రమం ఆగస్టు 1న కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ మరియు 30 పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో శ్రీకారం చుట్టారు.

### నేర్చుకోవడం ఎలాగో నేర్పేదే శతశాతం..

ఒకే తరగతిలో విభిన్న సామర్థ్యాలు గల విద్యార్థులకు ఒకే బోధకుడు బోధించడం సాధ్యం కాదు. అందరు విద్యార్థులు ఆ సామర్థ్యాలను అవగాహన చేసుకోలేక పోతారు. వాటిని అధిగమించడానికి చేసిన రూపకల్పనే శఅనాదిగా వస్తున్న బోధనా విధానంలో బోధించడం అభ్యసించడం అనేది ఆనవాయితీగా వస్తుంది. ప్రయోగశాలలో, బోధనోపకరణాలు డిజిటల్ బోధన పద్ధతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన విద్యార్థులకు కొన్ని రోజుల్లో ఆ బోధన అభ్యసన పద్ధతులపై ఆసక్తి సన్నగిల్లుతుంది. నేర్చుకోవడం అనేది మనసుకు నచ్చినప్పుడే జరుగుతుంది. మనసుకు నచ్చాలంటే పాత బోధన పద్ధతులు అభ్యసనా పద్ధతులు ఆసక్తి కలిగించలేకపోతున్నాయి. ఈ క్రమంలో ఆ స్థానంలో వచ్చిందే లిటిల్ లీడర్ లిటిల్ టీచర్ కార్యక్రమం.

### లిటిల్ లీడర్..లిటిల్ టీచర్..

ప్రతి పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు –మిగతా4లో..



### రాష్ట్రంలో నెంబర్ వన్ చేస్తాం..

మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేసేందుకు కృషి చేస్తున్నాం. పదిలో 100శాతం ఫలితాలు సాధించేలా శతశాతం కార్యక్రమాని శ్రీకారం చుట్టాం. ఇటీవలె ఈఏపీ సెట్‌లో విద్యార్థులు ఉచిత సీట్లు పొందడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. నిరుద్యోగ యువతకు కూడా ఉపాధి, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేస్తున్నాం. మహిళలు సైతం తమ కాళ్లమీద నిలబడేలా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గత ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించింది. ప్రజా పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం..

– యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్

# సీఎంఆర్ అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు

- ఆర్ఆర్ యాక్టు క్రింద కేసులు నమోదు
- సీఎంఆర్ బియ్యంపై నిర్లక్ష్యం వహించిన గత అధికారులపై చర్యలు
- వనపర్తి జిల్లాలో సీఎంఆర్ బకాయిలపై మంత్రి జూపల్లి సమీక్ష



సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి జూపల్లి

**వనపర్తి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** మిల్లర్లు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పాత బకాయిలను చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవసరమనుకుంటే ఆర్.ఆర్ యాక్ట్ (రెవెన్యూ రికవరీ యాక్టు) కింద ఆయా మిల్లుల యజమానుల నుంచి రికవరీ చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఆదివారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎంఆర్ బకాయిలపై వనపర్తి జిల్లా అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంత వరి ధాన్యం సేకరించారు? జిల్లాల వారీగా మిల్లర్ల నుంచి రావాల్సి న పాత బకాయిలు, ధాన్యం సేకరణ తిరిగి సీఎంఆర్ డెలీవరి ఎంత చేశారు? ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి, బకాయిదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? స్టాక్ నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. సీఎంఆర్ కు సంబంధించి ఇంకా బకాయిలు మిల్లర్ల నుంచి రావాల్సి ఉన్నాయని మంత్రికి డీఎం తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 180 రైస్ మిల్లులు ఉండగా, 168 రా రైస్ మిల్లులు, 12 బాయిల్డ్ రైస్ మిల్లులు ఉన్నాయని, 29 మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా, 5 మిల్లర్లపై ఆర్ఆర్ యాక్టు క్రింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. సీఎంఆర్ బకాయిల సేకరణలో ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. సీఎంఆర్ అప్పగించని మిల్లర్లపై చర్యలు కఠిన చర్యలు తీసుకోవాలి. మిల్లులకు కేటాయించిన ధాన్యం ఆ మిల్లుల్లో లేకుంటే వారిపైనా కేసులు నమోదు చేయాలి. సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై ఆర్ఆర్ యాక్ట్ కింద ఆస్తులు జప్తునకు చర్యలు తీసుకోవాలి. మిల్లర్లు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు అని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న వ్యాజ్యాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించి కౌంటర్ దాఖలు చేశారా అని ఆరా తీశారు. ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్న మిల్లర్లపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని, సీఎంఆర్ బకాయిల విషయంలో నిరక్ష ్యం వహించిన గతంలో పని చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.కీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్, డీఎస్సీ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ కాశీ విశ్వనాథం, జిల్లా మెనేజర్ జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ బాలు నాయక్, సీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

## మీ సమస్యలను పరిష్కారిస్తాం..

- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహిళా గర్జన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు7,ప్రభాతవార్త:** ముదిరాజ్ లో సమస్యలు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముదిరాజ్ లకు బిసి–డి నుంచి బిసి–ఎ లోకి మార్చాలని మహబూబ్‌నగర్‌లోని అంబేద్కర్ కళాభవన్ లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా ముదిరాజ్ రిజర్వేషన్ సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోకుండా విస్మరించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నారాయణ పేట వేదిక గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చుతామని –మిగతా4లో..

# ఫేక్ ప్రచారాలపై చర్యలు

సోషల్ మీడియాపై నిఘా
మహబూబ్‌నగర్
ఎస్పీ జానకి ధరావత్ హెచ్చరిక 4

# ఇందిరమ్మ రాజ్యం కాదు.. కొట్లాటల రాజ్యం

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- సిఎం కుర్చీ పోతదనే భయంతోనే స్థానిక ఎన్నికలు పెట్టడం లేదు
- నాగర్ కర్నూలు మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట ఇంచార్జీ మర్రి జనార్ధన్ రెడ్డి

**లింగాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో కల్లిబొల్లి మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే కూర్చిపో తుందనే భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు పెట్టడం లేదని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట ఇంచార్జ్ మర్రి జనార్దన్ రెడ్డి ఆరోపిం చారు. ఆదివారం లింగాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. మగ్గంపూర్ చౌరస్తాలోని శ్రీ శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్ మాజీ జెడ్పిటిసి మాకు తిరుపతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మర్రి జనారదన్ రెడ్డి

గ్యారెంటీలు, 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 నెలలు గడిచిన ఒక హామీ నేరవేర్చకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పి కొట్లాట రాజ్యం తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అసలైన లబ్దిదారులకు ఇండ్ల రాలేదని, పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేశారని అన్నారు. లింగాల మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఏర్పాటు చేయడం మంచిదే కానీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాకుండా వేరే ప్రాం తంలో ఏర్పాటు చేయాలని లేకపోతే బిఆర్ఎస్ తరుపున పోరాటంచేస్తామన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు సంయుక్తంగా ఉంటూ స్థానిక ఎన్నికల్లో –మిగతా4లో..



కొనసాగుతున్న భూనిర్వాసితుల రిలే దీక్షలు

## బలవంతపు భూసేకరణ ఆపండి

### రైతులు అభిప్రాయాలు తీసుకోండి

### 55వ రోజుకు చేరుకున్న భూ నిర్వాసితుల రిలే దీక్షలు

**నారాయణ పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం కారణంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల రిలే దీక్షలు ఆదివారం 55వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద జరుగుతున్న దీక్షలను భూ నిర్వాసితుల సలహాదారు బండమీది బలరాం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.30 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా సాగుచేసిన భూములను బలవంతంగా లాక్కోకుండా రైతుల సమ్మతితోనే సేకరించాలని కోరారు. 55వ రోజు దీక్షలో పేరపల్ల గ్రామానికి చెందిన మిద్దెమీది అంజప్ప, అంజి కోనంగేరి నర్సిములు ,కాశప్ప, గొల్ల శివ, గోవర్ధన, గాధం సుదర్శన్, మిద్దెమీది భాస్కర్ పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి ఆలయం మూసివేత

గ్రహణం అనంతరం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ
నేడు ఉదయం 9 గంటలకు తిరిగి స్వామి దర్శనం 4



ఆలయాన్ని మూసివేస్తున్న ఆలయ అర్చకులు

# 7 తరగతులు 3 ఉపాధ్యాయులు





- సర్కారు బడుల్లో టీచర్ల కొరత
- వర్కుర్ ప్రాథమికోన్నత పాఠశాలలలో 200మంది విద్యార్థులు
- విద్యార్థులకు న్యాయం చేయలేకపోతున్న టీచర్లు
- మందిపల్లి యూపీఎస్‌లోనూ అదే పరిస్థితి
- ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతున్న తల్లిదండ్రులు

**మాగనూర్, సెప్టెంబర్7, ప్రభాతవార్త :** సర్కారు బడి అంటేనే నిర్లక్ష్యం చేస్తే ఈ రోజుల్లో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడి ఉంటుందని, బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్లు కల్పించిన భరోసాతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంగా ప్రభుత్వ పాఠశాలకు పంపించారు. కానీ ప్రస్తుతం విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించిన ఫలితాలు లేకపోవడంతో అయోమయంలో పడ్డారు. మాగనూర్ మండలంలోని వర్కుర్, మందిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారింది. ఏడు తరగతులకు ముగ్గురు టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. వర్కూర్ యుపిఎస్ పాఠశాలలో 200మంది విద్యార్థులు ఉండగా, ఐదు శాంక్షన్ పోస్టులు ఉన్న ఇద్దరు టీచర్లు లాంగ్ లీవ్ లో వెళ్లడంతో ముగ్గురు మాత్రమే మిగిలారు. యుపిఎస్ మందిపల్లి పాఠశాలలో 160మంది విద్యార్థులుండగా మూడు శాంక్షన్ పోస్టులు ఉన్నాయి. ఒక టీచర్ డిప్యూటేషన్ గా వచ్చారు. నలుగురు పనిచేస్తున్న క్రమంలో ఒక టీచర్ లాంగ్ లీవ్ లో వెళ్లడంతో 7 తరగతులకు ముగ్గురు టీచర్లు మాత్రమే విద్య బోధన చేస్తున్నారు. పరిమితికి మించిన భారంతో పని చేస్తే ఫలితం ఎలా ఉంటుందో అందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వ టీచర్లపై భరోసాతో కొంతమంది విద్యావంతులు వారి పిల్లలను ప్రభుత్వ బడికి పంపినట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా బాధ్యతగా పై అధికారులు పేద విద్యార్థులకు అన్యాయం చేయకుండా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, తరగతులకు సరిపడా టీచర్లను కేటాయించి ప్రభుత్వ బడిలో చదివే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావంతులు కోరుతున్నారు.

### లాంగ్ లీవ్‌లో టీచర్లు..

విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ బడిలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. దీనికి నిదర్శనం ఏడు తరగతులకు ముగ్గురు టీచర్లే విద్యాబోధన చేస్తున్నారు. శాంక్షన్ పోస్టులు పోస్టులను పూర్తిస్థాయిలో నింపకపోవడం ఒక కారణమైతే, ఉన్న టీచర్లు లాంగ్ లీవ్ లో వెళ్లడంతో సర్కార్ బడిలో పూర్తిస్థాయిలో చదువులు అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. యుపిఎస్ వర్కూర్ పాఠశాలలో ఇద్దరు టీచర్లు వెళ్లారు. మంది పల్లి యుపిఎస్ పాఠశాలలో ఒక టీచర్ లాంగ్ లీవ్ లో వెళ్లారు. వీరి స్థానంలో టీచర్ల సర్దిబాటు చేయకుండా –మిగతా4లో..

### విద్యా వలంటీర్లను నియమించండి..

ప్రభుత్వ బడులలో ఖాళీగా ఉన్న పోస్టులను, లాంగ్ లీవ్ లో వెళ్లిన టీచర్ల స్థానంలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలల నుండి టీచర్లను సర్దుబాటు చేయాలని, లేనియెడల అర్హత కలిగిన విద్య వాలంటీర్లను నియమించి ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యా సంవత్స రం ప్రారంభమై మూడు నెలల కాల వ్యవధిలో బడులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ఉన్నత అధికారులు విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఆఫీసర్లు దృష్టి సారించి సాధ్యమైన ప్రణాళికను రూపొందించుకుని అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కరోనా..ఏ క్యా హై..

- ఎక్స్పైరీ తేదీ దాటిన బీర్లు విక్రయం
- తీరా తాగాక కంగుతిన్న కొనుగోలుదారులు
- మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘటన 4



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త** : 1995, 96 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అచ్చంపేట పట్టణంలోని ఎస్ ఏవి గుప్తా ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ప్రతి భావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఒక నిర్ణయం చేసుకున్నారు. తమకు విద్యను అందించి, క్రమశిక్షణ నేర్పి ఉన్నత స్థాయిలో నిలిపిన గురువులను శాలువలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి జ్ఞాపకార్థంగా కేక్ కట్ చేసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తమకు విద్యానందిస్తూ, క్రమశిక్షణలు నేర్పిన గురువులు విజయకుమార్, గణేష్, పి.వెంకటేశ్వర శర్మ, శ్రీనివాసరెడ్డి, సీతా జానకి, ఇస్రాద్ బేగం, రఘువీర్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు రాఘవేందర్, కోట కిషోర్, రమాదేవి, కస్తు, కిషోర్, ఖలీద్ పాషా, పోల శ్రీనివాసులు, సుధారాణి, సునీత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



1995, 96 పూర్వ విద్యార్థులు

## రికార్డ్ ధర పలికిన నేతాజీ నగర్ గణేష్ లడ్డు

**దేవరకద్ర, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల సందర్భంగా లంబోధరుడి చేతిలో ఉండే లడ్డు నవరాత్రులు ఘనంగా పూజలు అందుకుంటుంది. అలాంటి లడ్డును వేలంలో దక్కించుకున్న వారి కుటుంబంలో సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు, చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలంలోని నేతాజీ నగర్ గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయగా రికార్డ్‌స్థాయిలో 1 లక్ష 116 రూపాయలు పాడి, కౌకుంట్ల మండలానికి చెందిన బడుగుల నాగిరెడ్డి దక్కించుకున్నారు. గత పది సంవత్సరాల నుండి నేతాజీ నగర్ వినాయకుని లడ్డు లక్ష రూపాయలు పలుకుతూ, రికార్డులను బద్దలు కొడుతూ పలికే ఈ లడ్డు, ఈసారి కూడా అంచనాలను దాటుకుంటు రికార్డ్ ధర పలికింది. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, యువ నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి, పోలీస్ సాయినాథ్, పోలీస్ వీరేశ్, ఎరుకలి శ్రీనివాసులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


గణేష్ లడ్డు దక్కించుకున్న వ్యక్తి

## అరుణ్ చిత్రపటానికి

## పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం, చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ పెద్ద కుమారుడు వన్నడ అరుణ్ కుమార్ లైన్మెన్ ఇటీవలే విధి నిర్వహణలో భాగంగా, పని చేస్తూ విద్యుత్ షాక్‌కు గురై హఠాన్మరణం చెందడంతో విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం చిన్న రాజుమూర్ గ్రామానికి వెళ్లి, దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, అరుణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అరుణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాం త్ రెడ్డి, కోన రాజశేఖర్, ప్రేమ్ కుమార్, భరత్ కుమార్, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, ఫారుక్ అలీ, చంద్రమౌళి, గౌని రాము, జాఫర్, ముచ్చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కోయిల్ సాగర్ చందు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## చెడిపోయిన గ్రామ తాగునీటి బోరు మోటారు

### 2 రోజులుగా సరఫరా కాని మిషన్ భగీరథ తాగునీరు

**ఇటిక్యాల సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామానికి రెండు రోజులుగా మిషన్ భగీరతో తాగునీరు సరఫరా లేకపోవడం ఒకవైపు. మరోవైపు గ్రామానికి చెందిన తాగునీటి బోరు మోటర్ చెడిపోవడంతో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా లేని రోజు లు సాతర్ల ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఆదివారం మండల సిపిఐ కార్యదర్శి ఆశన్న వాటర్ ట్యాంక్ దగ్గరకు వెళ్లి మిషన్ భగీరథ సరఫరా లేకపోవడంతో పరిశీలించారు..అలాగే గ్రామ మోటార్ చెడిపోయి ఉండగా దానిని రిపేరు చేయించడంలో పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్నారు. రోజులుగా తాగునీటి కోసం పొలాల బోరు వద్దకు పోయి నీటిని తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నారని అధికారులు స్పందించి పాత్రల గ్రామానికి తాగునీటి సరఫరా చేయాలని కాలిపోయిన మోటార్ను రిపేరు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. కాగా వారం రోజుల క్రితం గ్రామంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి వెంకట్ నారాయణ పుటాన్ దొడ్డి గ్రామానికి బదిలీ కాగా బట్ల దీన్నే గ్రామంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి నిరేష్ బాబు వారం రోజుల క్రితం సాతర్ల గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యి బాధ్యతలు తీసుకున్నారు..


సాతర్ల గ్రామంలో చెడిపోయిన బోరు మోటర్

## కొత్త సూగూర్‌లో ఘనంగా వినాయకుని నిమజ్జనం

**పెబ్బేరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొని వినాయకుడిని జయ జయ ధ్వానాలతో నిమజ్జనం చేశారు. డప్పుల వాయిద్యాలు,భక్తి గీతాలు,నృత్యాలతో గ్రామం అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు " పలికారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఇలాగే పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ,గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, కొత్త సూగూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జనానికి తరలిన గణనాథుడు

## పెబ్బేర్‌లో పలు అభివృద్ధి

## పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**పెబ్బేరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. పెబ్బేరు మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. పెబ్బేరు మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను ప్రారంభిస్తారు. పెబ్బేరు పట్టణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు, పాత సుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన అనంతరం హైమాస్ట్ లైట్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం పెబ్బేరు మండలం కొత్తసూగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరిస్తారని కార్యక్రమానికి పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.

# లీకేజీలతో నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వ భవనాలు

### కల్చరల్ భవనం చుట్టూ పెరిగిన కంప చెట్లు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండల స్థాయి నాయకుల ఒత్తిడి మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ నిధుల కింద లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రభుత్వ భవనాల చుట్టూ పెరిగిపోతున్న ముండ్ల చెట్లు కండ్లు ఉండి చూడని కబోతులుగా వ్యవహరిస్తున్న తీరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది.మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలపై చెత్తాచెదారంతో పాటు పాత సామాను నిలువ ఉంచడంతో భవనాలు దెబ్బ తింటున్నాయి. భవనాలపై చెత్తాచెదారం పేరుకుపోవడం, వర్షపు నీరు పారే సదుపాయం లేకపోవడంతో గోడల వెంట లీకేజీలు ఏర్పడి భవనాల స్థితి దారుణంగా మారుతోంది. మండల పరిషత్ కార్యాలయం పక్కన 25 లక్షల రూపాయలతో 2011లో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం నిర్వహణ లేకపోవడంతో వర్షపు నీరు గోడల వెంట లీకేజీ అవుతుంది.కొత్తగా నిర్మించిన భవనాలే ఇలా నిర్వహణ లోపాల వల్ల నష్టపోతుండటం ప్రజలలో ఆందోళన కలిగిస్తోంది. మిద్దెలపై నిల్వ అయ్యే వర్షపు నీరు గోడల వెంట ప్రవహించడంతో గోడల్లో చీలికలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా భవనాల లోపలి గదులు తడిసిపోవడం, వాడుకలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినప్పటికీ, సంబంధిత శాఖల నిర్లక్ష్యం కారణంగా భవనాలు రోజురోజుకీ శిథిల రూపం దాలుస్తున్నాయి. పౌర సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ఈ భవనాలు, చెత్త ను ఎప్పటికప్పుడు తొలగిస్తే ఈ పరిస్థితులు ఏర్పడవు. ప్రజల కష్టపడి చెల్లించిన పన్ను డబ్బుతో నిర్మించిన ఈ భవనాలు సక్రమ నిర్వహణ లేక వాడకానికి పనికిరానివిగా మారితే, ప్రభుత్వ నిధులు వృథా అయినట్టేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని లీకేజీలను, చెత్త సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా....నిరుపయోగంగా మారిన కల్చరల్ భవనం ఎంతో ప్రతిష్టాత్మకంగా మండల సముదాయం లో లక్షల వెచ్చించి నిర్మాణం పూర్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. అన్ని అంగుళాలతో అందుబాటులోకి తీసుకొస్తున్నాం అన్న ప్రజా ప్రతినిధులు వదిలేయడంతో కల్చరల్ భవనం చుట్టూ కంపచెట్లు పెరిగి ముళ్ల కంచె మధ్య కొట్టు మిట్టాడుతుంది. అన్న గతి మీకు పట్టదా అంటూ శాపనార్థాలు పెట్టుకుంటూ కన్నీరు పెట్టుకున్న కని కరించడం లేదని భవనం దీన గాథ.. కల్చరల్ భవనం పూర్తి కావడంతో నాయకులు, పంచాయతీరాజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని భవనం వినియోగంలోకి తీసుకొస్తే ఎంతోమందికి సౌకర్యంగా ఉంటుంది. ఎమ్మెల్యే నుంచి మంత్రుల వరకు మండలంలో పర్యటన చేసిన కొంత విశ్రాంతి తీసుకోవడానికి మెరుగ్గా ఉన్నప్పటికీ ఉపయోగంలోకి తీసుకురాకపోవడం ఎంతో అనుమానాలకు తావిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ మండలంలో పర్యటించినప్పుడు కొంత సమయం కేటాయించి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల స్థాయి నాయకులు ఇప్పటికైనా దృష్టి సారించి మండల సముదాయంలో ఉన్న కల్చరల్ భవనం ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ప్రజా ప్రతినిధులపై బాధ్యత ఉందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


ముళ్ల కంచలో కలిసి నిరుపయోగంగా మారిన కల్చరల్ భవనం


ఉప్పునుంతల ఐకెపి భవనం పైనుంచి గోడ మీదుగా పారుతున్న నీరు

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** ఉప్పునుంతల మండలం తాడూర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖనాయకులు,కార్యకర్తలు టిపిసిసిఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ,కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలతో ఆకర్షితులై వారు సమిష్టిగా కాంగ్రెస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు.ఈసందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ కొత్తగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని, ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, వృద్ధుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలనలో భాగస్వాములుగా చేయాలని తమ లక్ష్యంతో బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వారు పేర్కొన్నారు. తాడూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి ఈ చేరికలు దోహదపడతాయని స్థానిక నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామంలోని యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆసక్తి చూపుతున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు జరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్ర మంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సి హెచ్ శ్రీనివాసులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, యువజన కాంగ్రెస్ ఇంఛార్జి అంతటి శేఖర్ గౌడ్, చంద్రయ్య, తిరుపతయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతయ్య, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే


అయ్యవారిపల్లిలో లడ్డూ వేలం పాటలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి

## గణనాథుని లడ్డు కైవసం చేసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని లడ్డు వేలం పాటలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి పాల్గొని లక్ష 43 వేలకు లడ్డు కైవసం చేసుకున్నారు. దీంతో నిర్వాహకులు డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉండి సంఘం కృష్ణయ్య 30 వేలకు కైవసం చేసుకోగా, శాలువా, కలశం చెన్ రెడ్డి జయపాల్ రెడ్డి రూ. 40 వేలకు దక్కించుకున్నారు.

## జీఎస్టీ రేట్లు తగ్గించినందుకు మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**నారాయణ పేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** నారాయణపేట పాత బస్టాండ్ వద్ద స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నిత్యావసర సరుకులు మరియు ఇతర వినియోగ వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం పట్ల దేశవ్యాప్తంగా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది, ఆనందోత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్తి యాదవ్ నాయకులు నాగురావ్ నామాజీ, రతన్ పాన్ రెడ్డి, సత్య, రఘుపాల్, రఘువీర్ యాదవ్, నందు నామాజీ, పోశాల వినోద్ రఘురామయ్య గౌడ్, వెంకటయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ సాధారణ ప్రజల భారం తగ్గించేందుకు ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనది నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం ద్వారా ప్రతి కుటుంబానికి ఉపశమనం లభించనుంది. రైతులు కూలీలు మధ్యతరగతి కుటుంబాలు ఈ నిర్ణయంతో ఊపిరిపీల్చు కోగలుగుతారు అని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు మోడీ జిందాబాద్ భారత్ మాతా కీ జై" నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పటాకులు పేల్చి మిఠాయిలు పంచి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించి హర్షం వ్యక్తం చేశారు. దుకాణదారులు వ్యాపారులు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో వ్యాపారంలో ఊరట లభిస్తుందని వినియోగదారులకు తక్కువ ధరలకు సరుకులు అందుతాయని పేర్కొన్నారు. సాధారణ వినియోగదారుల ఖర్చులు కొంత మేర తగ్గుతాయని సంతోషం వ్యక్తం చేశారు.


పీఎం మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

### విద్యా వెలుగులు నింపిన

## నారాయణ సార్‌కు సన్మానం

**ఊట్కూర్, సెప్టెంబరు7 ప్రభాతవార్త :** ఊట్కూర్ బాలికల ఉన్నతపాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నారాయణను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాస్థాయిలో ఉత్తమఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల సంఘనాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 1995 నుండి ఉపాధ్యాయవృత్తిలో అనేక సేవలు అందించి,ఎన్నోమంది శిష్యులను ఉన్నత స్థాయికి చేర్చిన నారాయణ సార్ కృషి ప్రశంసనీయమని వక్తలు అన్నారు.కార్యక్రమంలో సంఘనాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘం ఎస్టీయూ టీఎస్

### ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సంఘాలకు మాతృసంఘం స్టేట్‌టీచర్స్ యూనియన్ అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎస్‌టియు అధ్యక్షులు రవిలు వేర్వేరుగా ప్రసంగంలో అన్నారు. ఆదివారం ఏసీఆర్ గార్డెన్‌లో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి కేసాని లక్ష్మారావు ఉద్యోగ విరమణ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పుడే పదవి విరమణ తేదీ ప్రకటించడం జరుగుతుందని, ఉద్యోగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అధిరోహించిన లక్ష్మారావు సేవలు ఇదేవిధంగా సమాజంలో కొనసాగాలని వారు సూచించారు. ఎస్‌టియు సంఘం బలోపేతానికి చిత్తశుద్ధితో విచ్చేసిన లక్ష్మారావు క్రమశిక్షణకు కార్యదీక్షకు పెట్టింది పేరని అలాంటి మాతృ సంఘానికి నాగర్ కర్నూల్ జిల్లాలో ముందుకు తీసుకొని పోవడంలో లక్ష్మారావు ఎంతో సేవలు అందించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షుడు భీమనాథుని రవి అన్నారు. లక్ష్మారావు పాఠశాలలో పనిచేస్తున్నప్పటికీ సంఘం హక్కులను సాధించేందుకు అహర్నిశలు చేశారని సౌమ్యుడు, సచ్చీలుడు, సహన సిరి సహృదయుడు అని ఆయన కొనియాడారు. అంతకుముందు అచ్చంపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారావు ఉప్పునుంతల, హైదరాబాద్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచుటలో వారి కృషి అమోఘమని ఆయన అన్నారు. పదవి విరమణ కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు పాల్గొని లక్ష్మారావు అందించిన సేవలు, విద్య రంగానికి, సమాజానికి ఎంతో మేలు చేశారని ఉపాధ్యాయులకు లక్ష్మారావు స్ఫూర్తిదాయకమని సంఘాల ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణతో పాటు ఎస్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమనాథుని రవి, తాజా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మాదుగుల పర్వత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళి, అసోసియేట్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, స్థానికులు పోకల మనోహర్, అనంతరాములు, అర్జున్ రావు, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ సుదర్శన్, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, అమ్రాబాద్ మండలం మండల విద్యాధికారి బాలకిషన్, అచ్చాలి, ఎస్‌టియు ప్రతినిధులు ఒగ్గు సుదర్శన్, పోకల సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మారావు దంపతులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.


లక్ష్మారావు పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు

## గణేష్ ఉత్సవాలు విజయవంతం పట్ల హర్షం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మక మైన నారాయణపేట గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భీం చందర్ గౌడ్, కార్య దర్శి మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 9 రోజులు వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో స్తుతించి ప్రశాంతంగా నిమజ్జనం చేసిన అన్ని మంటపాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సారి అత్యంత ఘనంగా ఉత్సవాలు జరగడం విశేషమని అన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీసులకు బందోబస్తు కల్పించిన ఎస్పి యోగేష్ గౌతం, డిఎస్పీ లింగయ్య, సిఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లుకు అన్ని సౌకర్యాలు కల్పించిన మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేసి వరదలకు నష్టపోయిన రైతన్న ఆదుకోవాలి అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాము అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రావాల్సి ఉన్న యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులకుగాను కేవలం 5.50 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది ఇంకా మూడు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో వరి, పత్తి, కంది, మొక్కజొన్న పంటలను రైతులు అధిక విస్తీర్ణంలో వేసుకుంటున్నారు. వాటికి యూరియా సకాలంలో పొలాలకు వేసుకోలేని పక్షాన పంటలు ఏపుగా పెరగవని, దిగుబడి తగ్గిపోతుందని పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైనంత యూరియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరిపి రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల రాష్ట్రంలో 13 జిల్లాలు వరద తాకిడికి గురయ్యాయి లక్షల ఎకరాల పంట పొలాలు వరద పాలయ్యాయి నష్టపోయిన రైతు కుటుంబాలకు 50వేల నష్టపరిహారం అందించాలని అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయడానికి పిలుపునివ్వడం జరిగింది అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.యాదగిరి, వెంకట్ రెడ్డి, కొండ నర్సింలు, బి.నారాయణ, ఏ.రాములు, కృష్ణ, వెంకటేష్, అంజి, తాయప్ప చంద్రాములు తదితరులు ఉన్నారు.



అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటి సభ్యులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## జగదాంబ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం జగదాంబ ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు ముందుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతనంగా ప్రారంభించిన జగదాంబ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మంచి లావాదేవీలు జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, అంజిల్ రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, పారుక్ అలీ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి డాక్టరేట్
## సీతాకిశోర్ ఖరే స్మారక సాహిత్య సాధక్ పురస్కారం

**వెల్దండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఆదిత్య సాంస్కృతి మాస పత్రిక వారిచే మధ్యప్రదేశ్‌లోని దతియాలో నిర్వహించిన అఖిల భారతీయ సాహిత్యకార్ సమ్మేళనంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు కమలేకర్ నాగేశ్వర్‌రావుకు అతిథి సాహిత్యకా రుడిగా స్థానం లభించింది. సెప్టెంబర్ 14న నిర్వహించే జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా హిందీ మహోత్సవాన్ని పుంస్కరించుకుని దేశవ్యాప్తంగా దాదాపు 19 రాష్ట్రాల సాహితీ కారులతో నిర్వహించి కవి సమ్మేళనంలో కమలేకర్ నాగేశ్వర్ రావు పాల్గొని కవిత వినిపించి అందరి మన్న నలు పొంది మధ్యప్రదేశ్ మాజీ హోంశాఖా మంత్రి నరోత్తం మిశ్రా, ఆదిత్య సాంస్కృతి పత్రికా సంపాదకులు జగత్ శర్మ, మధ్యప్రదేశ్ సాహిత్య అకాడమీ డైరెక్టర్ శ్రీ వికాస్ దవే గారిచే డా.సీతా కిశోర్ ఖరే స్మారక సాహిత్య సాధక్ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.


పురస్కార్ అవార్డు అందుకుంటున్న కమలేకర్ నాగేశ్వర్‌రావు

## మాదాసి కుర్వ సంఘం మండల కమిటీ

**ధన్వాడ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో మాదాసి కుర్వ యువజన సంఘం కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా గుంజనూరు మల్లేష్, ఉపాధ్యక్షులుగా కుర్వ నర్సిములు, కంసాన్ పల్లి కుర్వ సంజన్న, గోటూరు కార్యదర్శిగా ఉల్లిగడ్డ శంకర్, పాతపల్లి కుర్వ సిద్దప్ప, యంనోనిపల్లి ప్రచార కార్యదర్శిగా జెసిబి రాజు, కిష్టాపూర్ కుర్వ నవీన్, ధన్వాడ కోశాధికారిగా కుర్వపోర్ల సురేష్, హనుమాన్ పల్లి గౌరవ అధ్యక్షులుగా కుర్వ పెద్దఎర్ర మల్లప్ప, హనుమాన్ పల్లి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండారి మల్లేష్, మక్తల్ తాలూక అధ్యక్షులు, ఓబులాపురం ఆంజనేయులు, ఊట్కూరు మండలఅధ్యక్షులు, పొర్ల లింగప్పపులిమామిడి గజలప్ప, నారాయణపేట మదాసి మదారికురువ ఎస్సీ సంక్షేమసంఘం జిల్లాఅధ్యక్షులు, చిత్తనూర్ ఆశప్ప, మాదాసి కుర్వఎస్సీ సంక్షేమ రాష్ట్ర ఎగ్జిక్యూట్ మెంబర్, కుర్వ సత్యం ఆధ్వర్యంలో ధన్వాడ మండల కమిటీ వేయడం జరిగింది.


మాదాసి కుర్వ సంఘం మండల కమిటీని ఎన్నుకున్న దృశ్యం

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

**నర్వ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన అభ్యర్థులు ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలు పొందవచ్చు. ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని నర్వ మండల టాస్ కో ఆర్డినేటర్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేది నాటికీ చివరి తేది ఉండగా సెప్టెంబర్ 20 వరకు అపరాద రుసుముతో గడువు ఉంటుందని, టెన్త్ పరీక్షకు వారు గతంలో చదివిన బోనోఫైడ్, రికార్డు షీట్, ఇంటర్ పరీక్షకు పదో తరగతి పాస్ అయిన సర్టిఫికేట్ ఉండాలని తెలిపారు. దీంతోపాటు కుల, ఆదార్ కార్డ్, రెండు ఫొటోలు జత చేయాలని తెలిపారు. ఒకే ఏడాదిలో పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంటుందని, పదోన్నతులు, ఇతర ఉన్నత విద్యా అవకాశాల కోసం అవసరమైన వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల స్టడీ సెంటర్లో సంప్రదించాలన్నారు.


కో ఆర్డినేటర్ రాజు

## శ్రీకృష్ణ యాదవ సంఘం
## మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్

**పెబ్బేరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్, గుడిసె మహేష్ యాదవ్, పెద్ద కథలయ్య యాదవ్, చింతల రామకృష్ణ యాదవ్, జుర్రు వెంకటేష్ యాదవ్, బత్తుల బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా మేకల ఎల్లస్వామి, సహాయ కార్యదర్శులుగా తొండ సురేష్, మేకల వెంకటస్వామి యాదవ్, తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా తొండ రమేష్ యాదవ్, కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్, అరికి చౌడయ్య యాదవ్, చింతల సురేష్ యాదవ్, అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్, తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్, కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు.



## నేటి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**దామరగిద్ద, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నేడు నారాయణపేట జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆసరా పెన్షన్లు, చేనేత పెన్షన్లు వికలాంగుల పెన్షన్ పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మార్పీఎస్ నిర్ణయించింది. దామరగిద్ద మండలంలోని మాదిగ సోదరులందరూ అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుకుంటున్నాము ముఖ్యంగా పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ ముట్టడి ఉన్నది. కావున మన జాతి సోదరులందరూ తప్పకుండా హాజరు కావాలని వాల్ పోస్టర్‌ను దామరగిద్ద మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల ఇంచార్జ్ జీకే వెంకటప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు కర్రెప్ప, బాబు, వెంకటప్ప, మాణిక్యప్ప, ఆనంద్, ఈదప్ప, ప్రవీణ్ కుమార్, గోవింద్, వై.లక్ష్మణ్, రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి

**- ముస్లింలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు**

**జడ్చర్ల, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** పండుగలు మతసామర స్యానికి ప్రతీక అని, జడ్చర్లలో శాంతియుత వాతవారణం లో పండుగలు జరుపుకోవడం అంతా కలిసిమెలిసి ఉండ దం సంతోషించదగ్గ విషయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా,సి.లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణం లో నిర్వహించిన మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీలో పాల్గొని, ము స్లిం సోదరులకు మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మిలాద్‌ఉన్‌నబీ పర్వదినం సౌభ్రాతృత్వం, శాంతి, కరుణ సందేశాన్ని అందించే పవిత్ర సందర్భం అన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత ఎల్లప్పుడూ నెలకొనాలని అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.




మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

### మహిళలను కోటీశ్వరులను
# చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మునగాలలో సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఇటిక్యాల సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మహిళలను ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా ఆదుకొని వారికి స్వయం ఉపాధి కల్పిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంకల్పమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొప్పుల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు మండల పరిధిలోని మునగాల గ్రామానికి చెందిన అనూషమ్మకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరు అయిన సంచార చేపల విక్రయ వాహనాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులంతా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ...మహిళలను కోటీశ్వరులను చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మహిళల కోసం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం. 500కుగ్యాస్ సిలిండర్, 200 యూనిట్లవరకు ఉచితవిద్యుత్తు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ. అలాగే. పెట్రోల్ బంకులు. సోలార్. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీలు, ఆర్టీసీ అద్దె బస్సులు వంటి వ్యాపారాల్లో మహిళా సంఘాలకు అవ కాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అంతేకాక ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు మంజూరు చేసినట్లు ఇల్లు కట్టుకొనే స్థితిలో లేని పేదలకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా ఒక్కో మహిళా సంఘం ప్రతినెల 70 వేల రూపాయలు ఆదాయం వస్తుందని పెట్రోల్ బంకుల ద్వారా ప్రతి నెల 4 నుంచి 5 లక్షల వరకు ఆదాయం మహిళా సంఘాలకు వస్తున్నట్లుమత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేపలు తినడం వల్ల ఆరోగ్యం బాగా ఉంటుందని హృదయ సంబంధిత వ్యాధులు తగ్గుతాయని వివరించారు. చేపల పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని, త్వరలో సంచార చేపల విషయ వాహనాలను ప్రభుత్వం పంపిణీ చేసి మహిళలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి. కొప్పుల ప్రభాకర్ రెడ్డి. జయచంద్ర రెడ్డి.. జైపాల్ రెడ్డి. సూర్యకాంత రెడ్డి. అనంతరెడ్డి. ఇబ్రహీం. వెంకటన్న. అల్లాబకాష్, లింగన్న. రామకృష్ణ . తిరుమలేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

## పాగుంట గ్రామ రజకుల దాడిపై గద్వాల్ ఎస్ పి స్పందించాలి

**విజయ్ రజక సంగం జిల్లా నాయకులు**

**ఖిల్లా ఘనాపురం సెప్టంబర్ 7, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం పాగుంగ్రామ రజకులపై దాడి చేసిన గ్రామ పెత్తందారులపై తక్షణమే హత్యాయత్నం కేసు నమోదు చేయాలని రజక సంగం జిల్లా నాయకులు విజయ్ ఆదివారం మండల కేంద్రం లోని తన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డిమాండ్ చేశారు అనంతరం మాట్లాడుతూ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులు పెత్తందారుల చేతిలో గాయపడిన రజకులు చికిత్స పొందుతున్నారు అని ఆగస్టు 31 న అర్ధరాత్రి 1: 30 గంటల సమయంలో పాగుంట గ్రామానికి చెందిన రమేష్, నతి రంగన్న, వీరేష్, లు అదే గ్రామానికి చెందిన చాకలి దేవేంద్రప్ప ఇంటి పైకి మద్యం తాగి, ఖాళీ మద్యం సీసాలు విసిరేసారని చిన్న పాటి గొడవ ను మరుసటి రోజు ఉదయం పంచాయతీలో మాట్లాడదామని చాకలి దేవేంద్ర అతని కుమారుడు ప్రవీణ్ దాడి చేసిన వారిని పిలిపించారని పంచాయతీ పెద్దల దగ్గరకు వెళుతుంటే రమేష్, వీరేష్, నత్తి రంగస్వామి, బొందం వీరేష్, చిన్న వీరేష్ పెత్తందారులతో పాటు బోయలగూడెం గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులను దాడి చేసిన వారు పిలిపించుకొని మూకుమ్మడిగా దేవేంద్రప్ప అతని కుమారుడు ప్రవీణ్ కుమార్ పై దాడి చేసి తీవ్రగా గాయపరచడమే కాకుండా అడ్డువచ్చిన రజక మహిళలపై కూడా దాడి చేశారని అన్నారు, కులాన్ని దూశిస్తూ మా ఇంటి ముందు అడుక్కుతినే కుక్కలు మమ్మల్ని ప్రశ్నిస్తారా అంటూ పురుషుల బీజాలపై దాడి చేసి, మహిళలను సైతం అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచారని అన్నారు. చేసిన దాడిలో దేవేంద్రప్ప నడుములు వీరిగాయని, అతని కుమారుడు ప్రవీణ్ కు తల పగిలి నాలుగు కుట్లు పడ్డాయని అన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు దాడి చేసిన పేతందరులపై పోలీసులు కేసు నమోదు చెయ్యలేదు గద్వాల్ ఎస్ పి చొరవ తీసుకొని వెంటనే హాత్యాయత్నం కింద కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేనాటి వీరుడు వడ్డే ఓబన్న : మాజీ మంత్రి

**బిజినేపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** వడ్డెర జాతికే కాదు ప్రపంచానికే రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను తెలియ జేసే విధంగా విగ్రహ ఆవిష్కరణ చేపడతామని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలెం గ్రామంలో మాజీ ఎంపీపీ పి. శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఆదివారం బీసీ కుల సంఘాలతో మాట్లాడారు. ప్రభుత్వం అనుమతుల పేరుతో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆడుకోవడంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాన్ని పక్కన పెట్టినట్లుగా బీసీలు గుర్తుంచుకోవాలన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు వడ్డే ఓబన్న అన్నారు. నరసింహారెడ్డి, ఓబన్నల మిత్రత్వం చిన్ననాడే మొదలై, జీవితంలో, పోరాటంలో, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ, అనుమతుల పేరుతో స్వతంత్ర సమరయోధుడు వడ్డెర జాతి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ అడ్డుకోవడం సరైంది కాదన్నారు. వందల సంవత్సరాలు మరుగునపడిన వడ్డే ఓబన్న ఖ్యాతిని వెలుగులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కింది అన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు దాసర్ల వెంకటస్వామి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పులేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సురభి శేఖర్ రావు, మహేష్ రావు, చిన్నారెడ్డి, తిరుపతి రెడ్డి, అల్లోజీ, కురుమయ్య, తిరుపతయ్య, బాలస్వామి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

## మా ఏరియాలో వీధిలైట్లు లేవు....

**గ్రామపంచాయతీలో ఎన్నిసార్లు మొర పెట్టిన శూన్యం**

**ఓట్లకి ఎలా వస్తారో చూస్తాం : లీడర్లపై యువకుల ఆగ్రహం..**

**ధన్వాడ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ధన్వాడలో వీధిలైట్లు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మారుతి నగర్ ఎస్సీ కాలనీ వెంకటేశ్వర ఆలయం, కుమ్మరి వాడ, కర్రెమ్మ దేవాలయం, బీసీ కాలనీ, అప్పన్నపల్లి విధులతో పాటు పలు ఏరియాలో వీధిలైట్లు లేవు. దీంతో రాత్రి సమయంలో ధన్వాడ చీకటిగానే ఉంటుంది. గత ఆరు నెలలుగా వీధిలైట్లు లేక ఆ ఏరియా ప్రజలు లీడర్లకు గ్రామ పంచాయతీకి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఊరి యువకులు విమర్శిస్తున్నారు... ప్రస్తుతం గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఉన్న కారణంగా పాలకులు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్...బిజెపి ... బిఆర్ఎస్. లీడర్లకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని చెప్పిన పట్టించుకోలేదని మారుతినగర్ యువకులు ఆరోపించారు. ఎంపీ అరుణమ్మ. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితో సమస్య విన్నవించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆ పార్టీ లీడర్లకు పలుమార్లు విన్నవించామని మారుతినగర్ యువకులు వాపోయారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని లీడర్లు రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు అంటూ యువకులు లీడర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేస్తేనే మా ఏరియాకు ఓట్లు అడగడానికి రావాలంటూ యువకులు డిమాండ్ చేశారు. ప్రతిసారి మోసపూరితంగా వచ్చి ఓట్లు అడుగుతే సరిపోదు అని హెచ్చరించారు.


వీధిలైట్లు వెలగక చీకటిమయంగా ఉన్న దృశ్యం

**ఓట్లేమో కావాలి వీధిలైట్లు ఏర్పాటు చేయరా అంటూ యువకులు దుమ్మెత్తి పోశారు**

మా ఏరియాలో ఆరు నెలల నుంచి వీధిలైట్లు లేవు అన్ని పార్టీల లీడర్లకు చెప్పాం. గ్రామపంచాయతీలో కూడా ఫిర్యాదు చేసాం. వీధిలైట్లు వేస్తేనే పన్నులు కడతామని పంచాయతీకి తెలిపాం... లీడర్లు.పంచాయతీ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.


మనిగిరి శ్రీనివాసులు, మారుతినగర్ ధన్వాడ

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ
## శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్పి యోగేష్ గౌతమ్

**నారాయణ పేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** నారాయణపేటలో సోమవారం జరగబోయే మిలాద్ ఉన్ నబి ర్యాలీ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ర్యాలీని శాంతియుతంగా సామరస్యంగా నిర్వహించుకోవాలని ముస్లిం కమిటీ సభ్యులను ప్రజలను సూచించారు. ర్యాలీ సందర్భంగా పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయబడిందని ట్రాఫిక్ అంతరాయం లేకుండా డైవర్షన్లు అమలు చేస్తామని ముఖ్యమైన చౌరస్తాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో అనుచితమైన పోస్టులు పెట్టవద్దని ఇతర మతాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు లేదా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు కూడా వెల్లడించారు. అందరూ శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగ ర్యాలీని నిర్వహించి సామరస్యాన్ని కాపాడాలని ఎస్పీ కోరారు.




విఠల్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

## విఠల్ రావుకు ఘన నివాళి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారుడు గుండా మనోహర్ తండ్రి గుండా విఠల్ రావు ద్వాదశ దినకర్మ ఆదివారం మహబూబ్ నగర్ నగరం లోని వారి స్వగృహంలో జరిగింది. ఈసందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గుండా మనోహర్ ఇంటికి వెళ్ళి, విఠల్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ఉపాధ్యాయురాలితో విద్యార్థులు

## ఉపాధ్యాయురాలు హేమలతకు సన్మానం

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు7, ప్రభాతార్త:** మహబూబ్‌నగర్ మార్కెట్ లైన్ స్కూల్ టీచర్ బయో సైన్స్ ఉపాధ్యాయురాలు గిద్దలపాటి హేమలత పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయురాలని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ సందర్భంగా తమకు ఎంతో ఇష్టమైన టీచర్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా విద్యార్థులంతా కలిసి వీడుకోలు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## బొడ్డుపల్లి బాలస్వామి కుటుంబాన్ని
## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** తాడూర్ మండలం తుమ్మలసుగూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బొడ్డుపల్లి బాలస్వామి ఇటీవల మృతి చెందారు. మృతుడు కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


కుట్టు మిషన్ అందజేస్తున్న దృశ్యం

## కుట్టు మిషన్ అందజేసిన గోలి బ్రదర్స్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో మృతుడి భార్యకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో గోలి సురేందర్ రెడ్డి, గోలి సుదర్శన్‌రెడ్డిలు రూ.23 వేల విలువైన కుట్టుమిషన్ ఆదివారం గ్రామంలో అందించారు. మృతుడి భార్యకు జీవనోపాధి కొరకు కుట్టు మిషన్ అందించడంతో గోలి సోదరులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయితి శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, బాల్‌జంగయ్య, బాలకిష్టి, బాలీశ్వర్ గౌడ్, లక్ష్మయ్య, శ్రీను, బాలస్వామి, కూన కృష్ణయ్య, నిరంజన్ తదితరులు ఉన్నారు.


నిరసన తెలుపుతున్న రైతులు

## యూరియా డిఏపి కోసం
## వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఊట్కూర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** రైతులకు సబ్సిడీ ధరకే యూరియా డిఏపి అందించాలని ఉట్కూర్ మండల సిపిఐ పార్టీ అధ్యక్షులు అవుసలోనిపల్లి చెన్నప్ప డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ, రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు చేతుల్లో ప్లేకార్డులు పట్టుకుని కలెక్టర్‌ను కలవబోతున్నామని, సమస్యను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరోనా..ఏ క్యా హై..

- ఎక్స్పైరీ తేదీ దాటిన బీర్ల విక్రయం
- తీరా తాగాక కంగుతిన్న కొనుగోలుదారుడు
- మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘటన




**జడ్చర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** లిక్కర్ అనగానే ఏముంది ఫ్రెండ్స్‌తో కలిశారా సరదాగా వైన్ షాప్‌కు వెళ్లి మద్యం బాటిల్ కొనుగోలు చేసి తాగేసి ఎంచక్కా పాట ముచ్చట్లు అయ్యాక ఎవరి ఇంటికి వాళ్లు వెళ్లిపోతారు..ఇంతవరకు బాగానే ఉన్నా పార్టీ మధ్యలోనే బీరులను కొన్న వ్యక్తి కంగుతిన్నాడు. జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర వైన్స్‌లో కరోనా ఎక్స్ట్రా మినీ బీరు కొనుగోలు చేశాడు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి. తీరా సగం బాటిల్ బీరు తాగాక వాంతులు కావడంతో మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్పైరీ తేదీ చూసి ఒక్కసారి అవాక్కయ్యాడు. సుమారు 8 నెలల కిందట ఎక్స్పైరీ ముగిసిన బీరు అని గుర్తించి ఆందోళనకు గురయ్యాడు. సదరు వ్యక్తి కొనుగోలు చేసిన బీర్ల మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ జూన్ 18, 2024 ఉండగా, యుజ్డ్ బై (ఎక్స్పైరీ) డిసెంబర్ 17 , 2024 ఉన్నది. ఎక్స్పైరీ తేదీ ముగిసి కూడా ఎనిమిది నెలలు గడిసిపోయింది.. ఇప్పుడు ఆ బీర్లు ఎక్కడ ఎలా ప్రత్యక్షం అయ్యాయి అని అసలు ప్రశ్న. ఏదైనా బీర్ సుమారు 6 నెలల గడుపుతో తయారుచేస్తారు. సదరు వ్యక్తి కొనుగోలు చేసిన కరోనా బియరు గత ఏడాది డిసెంబర్ లోనే దాని గడువు తేదీ ముగిసింది. ఎనిమిది నెలల తర్వాత బీరు విక్రయించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కనీస నిబంధనలు పాటించకుండా, ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న వైన్స్ నిర్వహాకులపై చర్యలు తీసుకోవాలని మందు ప్రియులు కోరుతున్నారు. ఇదే విషయమై జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డిని వివరణ కోరగా ఎక్స్పైరీ డేట్ దాటిన బీరు విక్రయించినట్లు తమ నోటీస్‌కు వచ్చిందని, వెంకటేశ్వర వైన్స్ నిర్వాహకులు గత మూడు నెలలలో కొనుగోలు చేసిన మద్యం డాటా సేకరించామని అందులో కరోనా బీరు కొనుగోలు చేసినట్లు లేదు అని స్పష్టం చేశారు. అంతకు ముందు ఏమైనా కొనుగోలు చేశారా అనే విషయం పై పూర్తి సమాచారం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# ఫేక్ ప్రచారాలు చేస్తే చర్యలు

## సోషల్ మీడియాపై నిఘా

## మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి హెచ్చరిక




**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు, మతపరమైన, కులపరమైన, రాజకీయపరమైన విభేదాలు రేకెత్తించే వ్యాఖ్యలు, అలాగే ఏదైనా గ్రూపులకు లేదా సంఘాలకు వ్యతిరేకంగా అసత్య ప్రచారం చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ హెచ్చరించారు. అలాంటి చర్యలు సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ జానకి ఒక ప్రకటన విడుదల చేస్తూ హెచ్చరిక జారీ చేశారు.ఎవరు అయినా సోషల్ మీడియాలో అసత్య వార్తలు, తప్పుడు సమాచారం, ద్వేషపూరిత వ్యాఖ్యలు, రాజకీయపరమైన లేదా మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు చేస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మతాలు, కులాలు, రాజకీయ పార్టీలు, సంఘాలు లేదా గ్రూపులకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేయడం నేరమని, సమాజంలో శాంతి సామరస్య వాతావరణం దెబ్బతింటుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పంచే ప్రతి సమాచారం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిర్ధారణ లేని వార్తలను నమ్మకూడదని, షేర్ చేయకూడదని సూచించారు. ఇలాంటి పోస్టులు గమనించిన వారు వెంటనే తమకు సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 100/లేదా 112కి సమాచారం అందించాలన్నారు. జిల్లా పోలీస్ విభాగం ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మానిటరింగ్ చేస్తూ ఉంటుందని, సమాజ శాంతి భద్రతల కోసం ప్రతి ఉల్లంఘనను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

## పిల్లల 3 వేలకు పైగా గణేశుల విగ్రహాల నిమజ్జనం: ఎస్పీ జానకి వెల్లడి

**మహబూబ్‌నగర్ క్రైమ్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** మహబూబ్‌గర్ జిల్లా పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. గత కొన్ని రోజులుగా శ్రద్ధతో, భక్తి ఉత్సాహాలతో జరిగిన గణేష్ ఉత్సవాల అనంతరం నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా పూర్తయ్యాయి. మొత్తం జిల్లాలో 3000 వరకు విగ్రహాలు వివిధ చెరువులు, శివార్లలో నిబంధనలు పాటిస్తూ నిమజ్జనం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించడానికి క్షేత్రస్థాయిలో శ్రమించిన పోలీసులు, అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే సహకరించిన రెవెన్యూ, మున్సిపల్, రవాణా, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పోలీసులు సూచించిన మార్గదర్శకాలను పాటించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో అమూల్యమైన సహకారం అందించారని ప్రశంసించారు. జిల్లా ప్రజలందరి సహకారంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాగే సామరస్య వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఆకాంక్షి ంచారు.

## ఇందిరమ్మ రాజ్యం కాదు..

# కొట్లాటల రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి బిఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీగా స్థాపించారని అన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి యూరియా కొరత సృష్టించి రైతులను రోడ్డున పడేశారని విమర్శించారు. యూరియా కష్టాలు తీర్చకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు. రాష్టాన్ని అభివృద్ధి చేయడానికి చేతగాక బిఆర్ఎస్ పార్టీకి బిజేపి మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ కు మద్దతు ఇస్తుందని బిజేపీ పార్టీ ఎత్తుకు పైఎత్తులు విమర్శలు చేసుకుంటు రాష్ట్రంలో ఇటు దేశంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు కెటి తిరుపతయ్య,మాజీ ఎంపిపి జగపతి రావు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్,మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, పర్వతాలు,మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆనంద్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటగిరి,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండలధ్యక్షులు రానోజీ, బిఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్,సేవ్యనాయక్,కురుమయ్య ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

# శతశాతం..

పదో తరగతిలో వందశాతం ఫలితాలే లక్ష్యం

## విద్యారంగంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మార్క్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి తరగతిని కొన్ని గ్రూపులుగా తయారుచేసి గ్రూపులో ఒకరిని లిటిల్ టీచర్ గాను మరొకరిని లిటిల్ లీడర్ గాను ఎంపిక చేసి ఆ గ్రూపులోని ఇద్దరిద్దరినీ బడ్డీఫ్రెండ్స్ గా తయారు చేయాలి. తనకు రానిది తనకు తెలియంది ఎవరికీ చెప్పకపోయినా టీచర్ కు చెప్పకపోయినా ఫ్రెండ్ కు చెప్పుకుంటాడు. కాబట్టి తనకు అర్థం కాని అంశాన్ని తెలుసుకోవడానికి మొదటగా వాడేది బడ్డీ ఫ్రెండ్. అంటే క్లోజ్ ఫ్రెండ్ అని అర్థం. తెలియని అంశాన్ని లిటిల్ టీచర్ తో చర్చించి, వాదించి, తెలుసుకోవడమే ఆ గ్రూపు యొక్క విధానం. ఒక గ్రూపు తయారుచేసిన ప్రశ్న పత్రాన్ని మరొక గ్రూపు జవాబులు రాయడం లేదా ఒక గ్రూపు ప్రశ్నించిన ప్రశ్నలను రెండవ గ్రూపు చెప్పడం లేదా ఒక గ్రూపు ప్రజెంట్ చేసిన సెమినార్ను రెండవ గ్రూపు వాళ్ళు వినడము దానికి సంబంధించిన సందేహాలను సంధించడం జరుగుతుంది అదేవిధంగాఒక తెలియని అంశాన్ని లిటిల్ టీచర్ తీసుకొచ్చి తమ గ్రూపులో పెట్టి అందరి యొక్క సమన్వయంతో ఆ యొక్క విధానాన్ని ఒకరికొకరు భావాలను పంచుకొని తెలియని తెలుసుకునే విధంగా తయారు చేసేది లిటిల్ టీచర్ గ్రూప్ యొక్క లక్షణం సొంతంగా ప్రశ్నాపత్రాలను తయారు చేయడం ప్రశ్నాపత్రాలు జవాబులు వారే దిద్దడం చేసిన తప్పులు తెలుసుకోవడం, ఒక గ్రూపు మరొక గ్రూపుతో చర్చించి వాదించి సంవాదం చేసి ఫలితాలను పొందడంగ్రూపులో ఒకరికొకరికి సోదర భావం పెంచడం నాయకత్వ లక్షణం పెంచడం ఈ గ్రూపులు చేయడం వల్ల జరుగుతుంది విద్యార్థుల ఫలితాలను క్రోడీకరించడం పాఠశాలకు రాని విద్యార్థుల హాజరు నమోదు




ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

చేయడం వీటన్నిటిని లిటిల్ లీడర్ నిర్వహిస్తాడు.

### ఉదయం సాయంత్రం తరగతులు..

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని 30పాఠశాలలను శతశాతం కార్యక్రమం కింద ఎంపిక చేశారు. 35మంది వలంటీర్లతోపాటు ఒక కోఆర్డినేటర్ ను నియమించారు, ప్రతి పాఠశాలలో విద్యార్థులను గ్రూపులుగా కూర్చొబెట్టి ఉదయం ప్రాఠశాల ప్రారంభానికి గంట ముందు, అదేవిధంగా సాయంత్రం 4.30గంటల నుంచి 6గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. ఇప్పటికే ఈ స్కీం మీద విద్యావలంటీర్లు, గ్రూప్ లీడర్లకు రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భోజనం పెట్టి జీహెచ్ఎంలకు, టీచర్లకుశిక్షణ ఇచ్చారు. శతశాతం కో ఆర్డినేటర్‌గా సోం భూపాల్‌రెడ్డి, వందేమాతరం స్కీం కింద జిల్లా కో ఆర్డినేటర్ రవీంద్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. శతశాతం కార్యక్రమం నిర్వహణకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో తన సొంత నిధులు ప్రతి నెలా వలంటీర్లకు, కో ఆర్డినేటర్లకు రూ.3లక్షల 75వేలు ఖర్చు చేస్తున్నారు.

### ఎమ్మెల్యే యెన్నం శ్రీకారం చుట్టిన వినూత్న కార్యక్రమాలు..

అన్ని జిల్లాల్లో మహబూబ్నగర్ ఫస్ట్ ఉండాలని ఉద్దేశంతో నవరత్నాలు అనే వివిధ విభాగాలలో పాలమూరుని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఎంఎం శ్రీనివాస్ రెడ్డి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు.

1. విద్యా నిధి (పాఠశాల విద్యార్థులకు డిజిటల్ కాంటెంట్, స్టడీ మెటీరియల్ శతశాతం కార్యక్రమం)
2. ఆరోగ్య నిధి
3. సీనియర్ సిటిజెన్ల సంక్షేమము
4. కళలు
5. మహిళ సాధికారత. (కుట్టు,మగ్గం వర్క్, బ్యూటీషియన్)
6. ఇంజనీరింగ్ కామ మెడికల్ ఎంట్రన్స్ లకు ఉచిత శిక్షణ (పయనీర్)
7. నిరుద్యోగ యువతి, యువకులకు పోటీ పరీక్షలకు శిక్షణ
8. గ్రీన్ వారియర్స్
9. ఆరోగ్య పరిరక్షణ పై 9రంగాలలో పాలమూరును ముందంజలో ఉంచాలనే ఉద్దేశంతో మహబూబ్నగర్ ఫస్ట్ అనే నినాదాన్ని ఎమ్మెల్యే తీసుకొచ్చారు.

### ఎమ్మెల్యేకు ప్రశంసలు..

విద్యాభివృద్ధికి కృషి చేస్తూ తనవంతుగా పూర్తి సహకారం అందిస్తూ వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్రంలోని మంత్రుల నుంచి కూడా ప్రశంసలు పొందుతున్నారు. మహబూబ్‌నగర్‌లో అమలు చేసిన పథకాలను తమ నియోజకవర్గంలోనూ అమలు చేస్తామంటూ చెబుతున్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్, విద్యానిధి, డిజిటల్ పుస్తకాల పంపిణీ, నవరత్నాలు, శతశాతం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని తమ నియోజకవర్గాల్లో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

# కులమతాల చిచ్చుపెడితే తరిమికొట్టండి

## ఐక్యతే మా ఆకాంక్ష

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు7,ప్రభాతవార్త;** మహబూబ్ నగర్ లో కుల మతాలకు అతీతంగా అందరూ సుఖసంతోషాలతో కలిసి మెలిసి జీవిస్తూ ఐక్యమత్యంతో ఉండాలన్నదే మా ఆకాంక్ష అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గడియారం చౌరస్తా వద్ద మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించిన భారీ ఊరేగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నగరంలోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద ఖౌమి ఏక్తా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక దగ్గర ఆయన భారీగా తరలివచ్చిన ఊరేగింపు కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా కావాలని నగరంలో కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేసినా వారిని కలిసి తరిమికొట్టుతామని ఆయన హెచ్చరించారు. అధికారులు మొన్న జరిగిన వినాయక చవితి ఉత్సవాలను కాని, నేడు జరుగుతున్న ఈ మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అద్భుతంగా ఏర్పాట్లు చేశారన్నారు. ఈ సందర్భంగా అధికారులను అభినందిస్తున్నాను అని ఆయన చెప్పారు. అనంతరం ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షర్బత్ ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఇంతియాజ్ ఇసాక్, అవేజ్, నాయకులు రఫీక్ పటేల్, ఫయాజ్, అజ్మత్ అలి, ఫైసల్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం

# ఏడు తరగతులు.. ముగ్గురు ఉపాధ్యాయులు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు నిరక్ష్యంగ్ల చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా తరగతులకు సరిపడా టీచర్లను కేటాయించాలని వర్కుర్, మంది పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### టీచర్లను కేటాయించండి.



నా కూతురు అక్షర. యుపిఎస్ వర్కుర్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతోంది. ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తామని ప్రభుత్వ టీచర్లు చెప్పడంతో వారిపై విశ్వాసంతో పాఠశాలకు పంపించాను. కానీ ప్రస్తుతం అక్కడ ముగ్గురు టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. ఏడు తరగతులకు ముగ్గురు టీచర్లు ఎలా న్యాయం చేస్తారు. నా కూతురు భవిష్యత్తు పై భయమేస్తుంది. విద్యాధికారులు స్పందించి తరగతులకు సరిపడా టీచర్ లను పంపించి మా పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలి.

**– కృష్ణయ్య వర్క్యూర్, విద్యార్థిని తండ్రి**

### అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..



యుపిఎస్ వర్కుర్ పాఠశాలలో సరిపడా టీచర్లు లేక ఇబ్బంది ఉన్న విషయం వాస్తవం. ఇద్దరు టీచర్లు లాంగ్ లీవ్ లో వెళ్లడంతో సమస్య ఏర్పడింది. మా పాఠశాలకు టీచర్లను సర్దుబాటు చేయాలని, మండల,జిల్లా విద్యాధికారుల దృష్టిలో ఉంచాను. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు.

**– శంకర్, హెచ్‌ఎం, యుపిఎస్ వర్క్యూర్**



# ఇంకెన్నాళ్లు..పడిగాపులు..

## జడ్చర్ల ఆగ్రో రైతు సేవ కేంద్రం 3 వద్ద అన్నదాతల నిరీక్షణ ..

## ఎప్పుడొస్తుందో కూడా సమాచారం ఇవ్వని నిర్వాహకులు...

**జడ్చర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** అధికారులు ప్రజాప్రతినిధులు యూరియా కొరత లేదని, అవసరం ఉన్న మేరా తెప్పిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితిలో అందుకు భిన్నంగా ఉన్నాయి. ఆగ్రో రైతు సేవ కేంద్రాలు , సింగిల్ విండో కార్యాలయాల వద్దా అన్నదాతల నిరీక్షణ, ఆధార్ కార్డులు చెప్పుల క్యూ లైన్లు యదావిధిగా దర్శనమిస్తున్నాయి. జడ్చర్ల పరిధిలోని కావేరమ్మపేట రోడ్లో ఆగ్రో రైతు సేవ కేంద్రం 3లో యూరియా కోసం రైతుల పడిగాపులు కాస్తున్నారు. తమకు సరిపడా యూరియా ఇవ్వడం లేదని, ఎప్పుడు వస్తుందో కూడా కనీసం సమాచారం నిర్వాహకులు చెప్పడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఈరోజు వస్తుంది రేపు వస్తదని చెబుతూ దాటవేస్తున్నారని చెప్పారు. గతవారం సరిపడా యూరియా సరఫరా చేయాలంటూ రైతులు జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పందించి రైతులకు యూరియా కొరతా రానివ్వమని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే అవసరానికి తగ్గట్లు యూరియా సరఫరా కావడంతో ఎక్కడికక్కడ అన్నదాతలు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలంటూ రైతులు వేడుకుంటున్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం మూసివేత

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** పాలమూరు తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు మూసివేసినట్లు ఆలయ ముఖ్య అర్చకులు నంబి వెంకటయ్య తెలిపారు. ఆదివారం పౌర్ణమి చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి స్వామివారి దర్శనాన్ని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. గ్రహణం ముగిసిన తర్వాత ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ కురుమూర్తి స్వామి దర్శనాన్ని భక్తులకు కల్పిస్తామని ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, దేవస్థాన సిబ్బంది తెలిపారు. మండలంలోని కురుమూర్తి గ్రామ సమీపంలో గల శ్రీ వీరభద్ర కాళికాదేవి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివార్లకు బిల్వాభిషేకం, రుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలను చేశారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన భక్తుడు కావలి ఆంజనేయులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రానంద స్వామి, శివ నారాయణ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## మీ సమస్యలను పరిష్కారిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కావున మీ సమస్య వీలైనంత త్వరగా సాకారం అవుతుందని ఆయన చెప్పారు. మన ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ఇప్పుడు మంత్రిగా ఉన్నారు. మంత్రితో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతామన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను , ఎమ్మెల్యేలను కలుపుకొనిపోయి వీలైనంత త్వరగా పరిష్కారించేందుకు నా బాధ్యత గా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దోరెపల్లి లక్ష్మిరవీందర్, మైత్రి యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గోనెల శ్రీను, ముదిరాజ్ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు ఎన్ శ్రీనివాసులు, వెంకటయ్య, నారాయణ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**నారాయణ పేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా మరికల్ మండలంలో ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటనలో మరికల్ జీపు డ్రైవర్ మృతి చెందిన సంఘటన నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరికల్ మండల కేంద్రానికి చెందిన జోగు బాలయ్య వృత్తిరీత్యా కమాండర్ డ్రైవర్ ఆదివారం కావడంతో కమాండర్ నడిపే తన తోటి డ్రైవర్లతో మద్యం సేవించారు. అనంతరం కమాండర్‌ను అతి వేగంగా నడుపుకుంటూ మరికల్ సమీపంలోని కన్మనూరు రైల్వే బ్రిడ్జి వద్ద సడన్‌గా బ్రేక్ వేయడంతో ఎగిరి కింద పడి వెనుక వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడం వల్ల జోగు బాలయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు స్థానికులు తెలిపారు.

## రేపు శ్వేతా లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి



**జడ్చర్ల, సెప్టెంబరు7,ప్రభాతవారనః** మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి స్వర్గీయ డా.శ్వేతా లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతిని మంగళవారం నిర్వహించనున్నారు. అనారోగ్యంతో గత ఏడాది స్వర్గస్తురాలైన శ్వేతారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం ఆవంచలో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని లక్ష్మారెడ్డితోపాటు ఇతర రాజకీయ ప్రముఖులు హాజరై ఆవిష్కరించనున్నారు. రాజకీయాలకు అతీతంగా వారికి గ్రామంతో ఉన్న అనుబధం, ప్రజలతో ఆమెకు లక్ష్మారెడ్డికి ఉన్న సత్సంబంధాల వల్ల గ్రామస్తులే విగ్రహ ఏర్పాటును ముందుండి ఏర్పాటు చేశారు. జడ్చర్లలోని ప్రేమ్‌రంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించే వర్ధంతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు, మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఎత్తున హాజరై ఘన నివాళులు అర్పించనున్నారు.